క్లుప్తంగా

పెద్దమండ్యంలో ఇంటింటా ప్రచారం

పెద్దమండ్యం: పెద్దమండ్యం గ్రామంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తనయుడు పెద్దిరెడ్డి అభినయ్ రెడ్డి ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దొమ్మరపల్లి, వడ్డిపల్లె, మిట్టమాలపల్లి, చిన్న కురవపల్లె, బురుజు కురవపల్లె, గెలసంవారిపల్లె, బిక్కావాండ్లపల్లె, రెడ్డివారిపల్లె హరిజనవాడ, చెరువు కిందపల్లె, ఉప్పరపల్లి, కుంటలకాడపల్లెల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జడ్పీటీసీ పీరమ్మ, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ పి. ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ సోదనపల్లె బాష, ఎంపీటీసీ మంచూరి జయరాం, ఖాదర్ బేగ్, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, కోసూరి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు ఆహారం, నీటి సదుపాయం

మదనపల్లె సిటీ: ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో మూగజీవాలకు వేసవి కాలం కావడంతో ఆహారం, నీటి సదుపాయంను హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులు కల్పించారు. ఆదివారం సంస్థ సభ్యులు మదనపల్లె సమీపంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో నీటి తొట్టెలు ఏర్పాటు చేశారు. నీటి తొట్టెలలో నీరు నింపారు. అలాగే కర్బూజ కాయలను కోసి మూగజీవాలకు పెట్టారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అర్షియా, సంరీన్, శిరిన్, కిరణ్, ఖాజా, సాంబ, అర్షద్ పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

కలకడ : ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని కె.దొడ్డిపల్లె సమీపంలో పేకాట ఆడుతున్నట్లు అందిన రహస్య సమాచారం మేరకు ఎస్‌ఐ తన సిబ్బంది ముత్యాలు, రెడ్డిబాబు, హరిబాబు, కరుణాకర్, నాగిరెడ్డి, రమేష్‌లతో దాడులు నిర్వహించారు. జూదరులను అరెస్ట్ చేసి వారి వద్దనుంచి 52 పేక ముక్కలు, రూ.23,770 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

పీలేరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా అన్నారు. ఆదివారం మండలంలోని తలపుల, అగ్రహారం, దొడ్డిపల్లెలో శాంతిభద్రతలపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహన్‌రెడ్డి, ఎస్‌ఐ నరసింహుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దే

వాల్మీకిపురం: సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వనివి కూడా నెరవేర్చి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని చరిత్రలో నిలిచారని మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. ఆదివారం స్థానిక నమాజ్‌కట్టవీధిలో ఇంటింటికి పర్యటించి, కరపత్రాలను పంపిణీ చేసి, ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ బస్సు యాత్రను ఓర్వలేక ప్రతిపక్షాల దాడికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పేదవర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, రాబోయే ఎన్నికల్లో పేదవర్గాలు జగన్‌కు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కలీం, మహబూబ్ బాషా, ఇబ్రహిం, షాహిద్, సాధిక్, ఖాదరి, మస్తాన్, సైపుల్లా, దస్తగిరి, ఫయాజ్, రియాజ్, మహమ్మద్, బాబు, యూసుఫ్, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్

వాల్మీకిపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాలమహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు సభ్యులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాలమాహానాడు జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య, వీరభద్ర, సర్పంచ్ గంగులమ్మ, సుధాకర్, రవీంద్ర, వెంకటస్వామి, బివిరమణ, సివి రమణ, నాగన్న, నారాయణ పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో

బి.కొత్తకోట: అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భవానీ వెంకటేష్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పూలమాలవేసి నివాళులర్పించారు.

కుట్రలు, దాడులతో వైఎస్ జగన్ విజయాన్ని ఆపలేరు

- ప్రజాదరణ చూసి ఓర్వలేకనే సీఎంపై దాడి
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్
- ఓటమి తప్పదని తెలియడంతో చంద్రబాబు కుట్రలు
- పిరికిపంద చర్యగా ఖండించిన వైఎస్సార్ సీపీ నాయకులు




సీఎం జగన్‌పై రాళ్లదాడిని ఖండిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, నాయకులు, పీలేరులో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

మదనపల్లె : కుట్రలు, దాడులతో వైఎస్ జగన్ విజయాన్ని ఆపలేరని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం రోడ్‌షోలకు వస్తున్న అసాధారణ స్పందన చూసి, ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు, ఆయన పార్టీ కార్యకర్తలకు కడుపు రగిలిపోయి దాడికి పాల్పడ్డారన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో...ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్‌పై రాళ్లదాడి దారుణమని, ఇది పిరికిపందల చర్య అంటూ మండిపడ్డారు. ఇది సాధారణంగా జరిగిన ఘటనగా కనిపించట్లేదని, పక్కా పథకంతోనే దాడి జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. జగనన్నపై జరిగిన దాడికి ప్రజలు మే 13న ఈవీఎం యంత్రాల సాక్షిగా సమాధానం చెపుతారని, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా, ప్రజాక్షేత్రంలో వైఎస్సార్ సీపీ ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, కౌన్సిలర్లు మేస్త్రీశ్రీనివాసులు, బి.ఎ.ఖాజా, రేణుక, పాల్‌చంద్రశేఖర్, రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, గుండ్లూరురఫీ, ఆంజనేయులు, ఇర్ఫాన్, ఆనంద్, జేసీఎస్ కన్వీనర్లు మునిశేఖర్, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

- జగనన్నపై దాడిని ఎంపీపీ రెడ్డెమ్మ, వెలుగుచంద్ర, సీటీఎం సర్పంచ్ ఆనందపార్థసారథి, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్.ఏ.వి.సుబ్బారెడ్డి, అన్నమయ్యజిల్లా వైఎస్సార్ సీపీ క్రైస్తవ అనుబంధ విభాగ చైర్మన్ బోనాసి జాన్‌బాబు తీవ్రంగా ఖండించారు.

సీఎంపై దాడిని ఖండిస్తున్నాం

మదనపల్లె సిటీ: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడికి పాల్పడటం హేయమైన చర్యని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గార్ల చంద్రమౌళి, వి.కిషోర్, మధుసూధన్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ దాడిలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గాయపడటం బాధకరమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇలాంటి రాజకీయాలు చేసే వారికి ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ దాడిని ఆర్యవైశ్య సంఘ నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు.

దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

పీలేరురూరల్ : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని జెడ్పీ కోఆప్టెడ్ సభ్యులు షఫీ, మాజీ సర్పంచ్ హుమయూన్ అన్నారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాల కుట్రలో భాగంగా జగన్‌పై రాయితో దాడి జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఉదయ్‌కుమార్, షాకీర్, జావిద్, మునీర్, కాటయ్య, అంబికా ఆచారి, మసూద్, సునీల్‌రెడ్డి, సాయి, షబ్బీర్ పాల్గొన్నారు.

సీఎంపై దాడి కుట్రపూరిత చర్య

పెద్దతిప్పసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి కుట్రపూరితమైన చర్య అని ఎంపీపీ మహమూద్ అన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నీచ రాజకీయాలకు ఇది పరాకాష్ట అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటమి తప్పదని భావించి ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడుతున్నాడని ఎద్దేవా చేశారు. అనంతరం సీఎంపై దాడికి నిరసనగా చంద్రబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో గణపతిరెడ్డి, శివన్న,డ్రిప్ రమణ, తమక శంకర్,కార్యం చంద్ర,సుబ్బిరెడ్డి, మునిరెడ్డి, వెంకటరెడ్డి, సందీప్‌రెడ్డి, సాదిక్ బాషా, మంజునాథ్‌రెడ్డి, కుంచే శీనూ,ఆనందరెడ్డి, కేఎస్ శ్రీనివాసులు, రవికుమార్, లోకేష్‌రెడ్డి, ఖాదర్‌వలి, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ..

ములకలచెరువు: ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ దాడులకు తెగబడుతోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాధవరెడ్డి , ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం రాత్రి వైఎస్ జగన్ పైన దాడి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రోద్బలంతోనే జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. సిద్ధం బస్సు యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుండటాన్ని తట్టుకోలేక ప్రతి పక్షాలు కుట్రలో భాగమే దాడికి పాల్పడ్డారన్నారు. రాజకీయంగా జగన్‌ను ఒంటరిగా ఢీ కొట్టలేని టీడీపీ పార్టీ జనసేన, బీజేపీలను వెంటతెచ్చుకుందని విమర్శించారు. ఇలాంటి చర్యలు పాల్పడితే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు.

సీయంపై రాళ్ల దాడి హేయమై చర్య

తంబళ్లపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రలో ప్రతిపక్షపార్టీ నాయకుడు ప్రోద్బలంతో రాళ్ళదాడి చేయడం హేయమైన చర్యన అని, ఈసంఘటనను వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి జ్యోతి తీవ్రంగా ఖండించారు. దాడిలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులకు కూడా గాయం కావడం బాధాకరమన్నారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయమైన చర్య

పీలేరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్సీ ఎండపల్లె శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బస్సు యాత్రలో సీఎంపై దుండగలు రాయితీ దాడి చేయడం అటవిక చర్య అని పేర్కొన్నారు. జగన్ బస్సు యాత్రకు లభిస్తున్న ఆదరణను ఓర్వలేకనే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్‌పై ఎన్ని కుట్రలు పన్నినా ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఓర్వలేనితనంతో దాడులు



సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తున్న నిమ్మనపల్లె ప్రజాప్రతినిధులు, నాయకులు

నిమ్మనపల్లె : ఓర్వలేనితనంతో దాడులు చేసి, రానున్న సార్వత్రిక ఎన్నికలలో జగన్ విజయాన్ని ప్రతిపక్షాలు ఆపలేరని వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, మండల కన్వీనర్ కే సదాశివరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వారు స్థానికంగా మాట్లాడుతూ సీఎం జగన్‌పై రాయితో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన బిజేపీ కుట్రలు పన్ని ముఖ్యమంత్రిపై దాడులు చేయిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శశిధర్ రెడ్డి, డవ్ నాగరాజు, గోపాలకృష్ణ, రెడ్డి భాస్కర,జయరాం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగు



ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి కవితమ్మ

పెద్దతిప్పసముద్రం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయి. అర్హులైన లబ్ధిదారుల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనని ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన బూర్లపల్లి పంచాయతిలోని కొత్తపల్లి, మడుమూరు, దేవప్పకోట పంచాయతిలో గడప, గడపకూ వెళ్ళి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంతో ఘనంగా స్వాగతం పలికారు. ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు చేస్తున్న మేలును తట్టుకోలేక టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రజలను ఇబ్బందుల పాల్జేస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం సజావుగా జరిగే పింఛన్ల పంపిణీని అడ్డుకుని అవ్వా, తాతలను, వికలాంగులను తీవ్ర కష్టాలకు గురి చేయడమేనన్నారు. పేదలకు మంచి చేయాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం బాబు నైజమని ఎద్దేవా చేసారు. చంద్రబాబుకు జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు హితబోధ చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, శివన్న, గణపతిరెడ్డి, కొండా సిద్దార్థ, డ్రిప్ రమణ, రియాసత్ అలీఖాన్, సుబ్బరాం, కుమార్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, నాగార్జునరెడ్డి,ఖాదర్‌వలి, నాగరత్నమ్మ, భాస్కర్‌నాయుడు, పద్మావతి, ఆనందరెడ్డి, కుంచే శీనూ, శంకర్‌రెడ్డి, సయ్యద్ బాషా, శ్రీనివాసులురెడ్డి, కేఎస్ శ్రీనివాసులు, ఖాదర్‌వలి, రేణుకారెడ్డి, సోమురెడ్డి, రవికుమార్, మెకానిక్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక :

మడుమూరు పంచాయతిలో రామస్వామిరెడ్డి, రవికుమార్, హరిక్రిష్ణ, వెంకట్రాయప్ప, సురేష్‌రెడ్డి, రమణ, శ్రీకాంత్ తదితరులు టీడీపీని విడనాడి వైఎస్సార్‌సీపీలో చేరారు.పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి వారిని కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.

అభివృద్ధి చేశాం..ఆదరించండి

– ఎమ్మెల్యే సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ

కురబలకోట: తంబళ్లపల్లె నియోజక వర్గాన్ని ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఎంతగానో అభివృద్ధి చేశారని, ఎన్నికల్లో వారిని ఆదరించాలని ఎమ్మెల్యే సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ ఓటర్లను కోరారు. ఆదివారం ఆమె మండల కన్వీనర్ కోళ్లవాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో పెద్దకటవ, చింతయ్యగారికోట, జల్లావారిపల్లె,ఆప్పలనాయునిపల్లె, పుల్లగూరవారిపల్లె, నార్లపల్లె, చింతమాకులపల్లె, ఎలగలపల్లె, పూసావారిపల్లె, వేపలపల్లె, చింతపల్లె తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ పొలాల్లో ఉన్న వారి చెంతకు కూడా వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, బి.దస్తగిరి, నులక మనోహర్‌రెడ్డి, ఉమాపతిరెడ్డి, వాసు, జి.అరుణమ్మ, ఎంజి. భూదేవి, సరస్వతి, సర్పంచ్ కోళ్ల విమలమ్మ, పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కేకృష్ణారెడ్డి, రెడ్డికుమారి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెద్దమండ్యం: జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన అహ్మద్ ఖాన్, ఎస్పీ కృష్ణారావుతో కలసి ఆదివారం మండలంలోని కలిచెర్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం అక్కడి ఓటర్లతో కూడా మాట్లాడారు. తాగునీటి సమస్యపై ప్రజాప్రతినిధులు, ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ వెంకట్రమణయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలిచెర్లలో ఓటర్లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు మదనపల్లె నియోజకవర్గంలో హ్యాట్రిక్‌తో ప్రభంజనం సృష్టిస్తుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకాచలపతి అన్నారు. ఆదివారం వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ..మదనపల్లె టౌన్ 11, 17వవార్డులు, మండలంలోని పొన్నూటిపాళ్యం రామిరెడ్డిగారిపల్లె, చిప్పిలి, అంకిశెట్టిపల్లె పంచాయతీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి ఆధ్వర్యంలో అరటిగెలలతో నిసార్‌అహ్మద్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి, ఫ్యాన్ గుర్తుపై ఓటువేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగింపు, అభివృద్ధి సాధ్యమని వివరించారు.



వెఎస్సార్ సీపీని గెలిపించాలని వృద్ధురాలిని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

– ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి: ప్రజలకు మళ్లీ సంక్షేమ పథకాలు సజావుగా అందాలంటే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. కలికిరి పట్టణ పరిధిలోని బండకాడపల్లి, రామ్‌నగర్ కాలని, శీనయ్యకాలని, నడింపల్లి, బట్రెడ్డిగారిపల్లి, నర్రావాండ్లపల్లిలో ఆదివారం ఎమ్మెల్యే ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ప్రతి ఇంటికి సంక్షేమం అందినట్లే తిరిగి సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న తనను, రాజంపేట పార్లమెంటు సభ్యుడు పీవీ మిథున్ రెడ్డిని తిరిగి ఎమ్మెల్యే, ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి..



నర్రావాండ్లపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా కలికిరి గాంధీ కూడలిలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పూజలు నిర్వహించారు. అంబేడ్కర్ రాజ్యాంగంతో పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు దళితులకు సమాజంలో సముచిత స్థానం సాధ్యమైందన్నారు. ఆయన ఆశయ సాధనకు వైఎస్సార్‌సీపీ కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమాలలో మార్క్‌ఫెడ్ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడి హరి, నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాయిశరణ్‌రెడ్డి, కోవూరి ఖాదర్‌వల్లి, రవీంద్రారెడ్డి, బాలాజీరెడ్డి, వెంకటపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

కేవీపల్లె : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నూతనకాల్వ పంచాయతీలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిక

ఎంపీపల్లె పంచాయతీ శ్రీనాథపురం కాలనీకి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే శ్రీనాథరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. అందరికీ పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ రెడ్డెయ్య, ఎంపీటీసీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో చిన్నప్ప, హరినాథ్, భాస్కర్, మహేంద్ర, చెంగల్‌రాయుడు, యల్లమ్మ, రంగమ్మ, మంగమ్మ, రామాంజులమ్మ, అమ్మణమ్మ, రామాంజులు, చిన్నప్ప, కృష్ణయ్య, నాగరాజ, వెంకట్రాజు, పి. లక్ష్మయ్య, పి. రామయ్య, రెడ్డెయ్య, ఆర్. లక్ష్మమ్మ, శాంతమ్మ, లలిత, గంగాధర, సీలావతి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సాహిత్‌రెడ్డి, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, కోర్టు సుబ్బారెడ్డి, దేవేంద్రరెడ్డి, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే శ్రీనాథరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్

మదనపల్లె : సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీబస్టాండ్, గొల్లపల్లె రింగ్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, వెలుగుచంద్ర, కౌన్సిలర్లు ప్రసాద్‌బాబు, డిష్‌రామకృష్ణారెడ్డి, బి.ఎ.ఖాజా, పాల్‌చంద్రశేఖర్, ఎస్వీ.రమణ, ఆర్.వి.శివారెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ తట్టిశ్రీనివాసులురెడ్డి, లియాఖత్‌అలీ, జబ్బలశ్రీనివాసులు, కోటూరిఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి:

అంబేడ్కర్ అందరివాడని, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన కృషి మరువలేనిదని ఆర్డీఓ హరిప్రసాద్ అన్నారు. ఆర్టీసీబస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమీల అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతీయ అంబేడ్కర్ సేన(బాస్) ఆధ్వర్యంలో స్థానిక కాలనీగేట్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ లాగా శీలవంతంగా ఒక్కరోజైనా జీవించడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి అని బాస్ వ్యవస్థాపకులు పీటీఎం.శివప్రసాద్ స్పష్టం చేశారు. అంబేడ్కర్ జయంతిని రాజ్యాంగపరిరక్షణ దినంగా నిర్వహిద్దామని మాలమహానాడు జాతీయవర్కింగ్ ప్రెసిడెంట్ యమలాసుదర్శనం అన్నారు. బహుజన యువసేన(బీవైఎస్) అధ్యక్షులు పునీత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీబస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో 40 అడుగుల కటౌట్ ఏర్పాటుచేసి, నివాళులర్పించారు. బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆధ్వర్యంలో దిగువ కమ్మపల్లెలో అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా నివాళులర్పించారు.



దిగువకమ్మపల్లెలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బహుజన సేన నాయకులు

నిమ్మనపల్లెలో..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండులోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితనాయకులు ఘనంగా నివాళులర్పించారు.

పెద్దతిప్పసముద్రం: పేదరికంలో పుట్టి, ఉన్నత విద్యావంతుడిగా ఎదిగి ప్రపంచ మేధావిగా కీర్తి పొందిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజలందరికీ మార్గదర్శకుడని ఎంపీపీ మహమూద్, డీవీఎంసీ మెంబర్ కేవీ రమణ, సర్పంచ్ తమక శంకర్, జెడ్పీటీసీ శివన్న,అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

రామసముద్రం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో , తిరుమలరెడ్డిపల్లె, చొక్కాండ్లపల్లి, చెంబకూరు తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

కేవీపల్లె : డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కేవీపల్లెలోని అంబేడ్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కురబలకోట: అణగారిన వర్గాలు, దళితులు, మహిళలకు వచ్చిన హక్కులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చలవేనని ఎంపీపీ బి.దస్తగిరి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం చింతమాకులపల్లె గ్రామంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

పీలేరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్‌సీపీ నాయకలు గుర్రం భానుప్రకాష్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ 133వ జయంతిని పీలేరులో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ మిట్టన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

మదనపల్లె : అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఫైర్ ఆఫీసర్ జి.శివప్ప తెలిపారు. స్థానిక ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టూటౌన్ సీఐ యువరాజు పాల్గొన్నారు. ఫైర్‌ఆఫీసర్ జి.శివప్ప మాట్లాడుతూ.. ఎండాకాలం కావడంతో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు తక్షణమే 101కు ఫోన్ చేయాలన్నారు. టూటౌన్ సీఐ యువరాజు చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.

ములకలచెరువు: అగ్ని ప్రమాదాలు నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడానికే అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫైర్ అధికారి క్రిష్టయ్య అన్నారు. స్థానిక ఫైర్ కార్యాలయం వద్ద వారోత్సవాల్లో భాగంగా ఫైర్ విన్యాసాలు చేస్తూ మరణించిన వారికి ఆదివారం ఫైర్ సిబ్బంది మౌనం పాటించి నివాళులు అర్పించారు.

వాల్మీకిపురం: అగ్ని ప్రమాదాల నివారణపై అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ అగ్నిమాపక అధికారి మస్తాన్, ఎస్‌ఐ నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యంత్రాలు, పరికరాలతో ప్రయోగాత్మకంగా ప్రదర్శించి వివరించారు.

పీలేరు : అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ మోహన్‌రెడ్డి, అగ్నిమాపక కేంద్ర అధికారి ఎస్. మస్తాన్ అన్నారు. ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు.